తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT
ఎడిటర్: బక్క రవీందర్
గురువారం 15, ఆగస్టు 2024

**సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు**
3లో

సమస్య ఏదైనా
దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707



# ఎపితో కాదు.. నా పోటీ ప్రపంచంతో...

- ఎందుకంటే నా వద్ద హైదరాబాద్ ఉంది: రేవంత్ రెడ్డి
- కోకాపేటలో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం
- హైదరాబాద్‌లో తాము నాలుగో నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడి
- కుతుబ్ షా నుంచి చంద్రబాబు వరకు హైదరాబాద్ విషయంలో రాజీపడలేదని వ్యాఖ్య
- ఏపీలో ప్రభుత్వం మారగానే హైదరాబాద్ నుంచి పెట్టుబడులు తరలిపోతాయన్నారని వెల్లడి
- పక్క రాష్ట్రాలతో తమకు పోటీ లేదన్న రేవంత్ రెడ్డి







**హైదరాబాద్:** తమ విదేశీ పర్యటన ద్వారా తెలంగాణకు రూ.31,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాము పక్షం రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలలో పర్యటించామ న్నారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో కాగ్నిజెంట్ సంస్థ కొత్త క్యాంపస్‌ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... హైదరాబాద్ రెండో రింగ్ రోడ్డు ప్రాంతంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు ద్వారా సెమీ అర్బన్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. నిజాంలు హైదరాబాద్ నగరాన్ని నిర్మిస్తే, బ్రిటిషర్స్ కాలంలో సికింద్రాబాద్‌ను నిర్మించారన్నారు. 1992లో నేదురుపల్లి జనార్ధన్ రెడ్డి ఐటీ సెక్టార్ కోసం పునాదిరాయి వేశారని, ఆ తర్వాత ఆ కార్యక్రమం ఆగిపోతే... చంద్రబాబు వచ్చాక హైటెక్ సిటీని నిర్మించారన్నారు. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ నగరానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. చంద్రబాబు, వైఎస్ సైబరాబాద్‌ను మూడో నగరంగా నిర్మించారన్నారు. ఈరోజు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్... మూడు నగరాలు ఉన్నాయన్నారు. కులీకుతుబ్ షా మొదలు చంద్రబాబు వరకు ప్రతి ఒక్కరు హైదరాబాద్ నగర అభివృద్ధి విషయంలో రాజీపడలేదన్నారు. సిద్ధాంతపరంగా, రాజకీయంగా విభేదాలు, భిన్నాభిప్రా యాలు ఉన్నప్పటికీ హైదరాబాద్‌పై ఆ ప్రభావం పడకుండా చూశారన్నారు. అలాంటి విధానాలు కొనసాగించాలని తాము భావిస్తున్నామన్నారు. ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయానికి కూతవేటు దూరంలో తమ ప్రభుత్వం నాలుగో నగరాన్ని నిర్మించాలని నిర్ణయించిందన్నారు. అమెరికా, సౌత్ కొరియా సహా విదేశాలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, వాటికి ఈ నాలుగో నగరం వేదిక అవుతుందన్నారు. ఈ నగరం అభివృద్ధి చెందాలంటే... అలాగే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలన్నారు. ఏపీలో ప్రభుత్వం మారగానే... తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ నుంచి పోటీ ఉంటుందని, హైదరాబాద్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయని మాట్లాడారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ తన పోటీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో కాదని... తన పోటీ ప్రపంచంతో అన్నారు. తన వద్ద హైదరాబాద్ నగరమే ఉందన్నారు. దేశంలోనే అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఉన్నాయన్నారు. తాము పక్క రాష్ట్రాలతో పోటీ పడే ఆలోచనను పక్కన పెట్టి ప్రపంచంతో పోటీ పడే విధానంతో ముందుకు సాగుతున్నామన్నారు. పక్క రాష్ట్రాలతో తమకు పోటీ లేదన్నారు. పక్క రాష్ట్రాల వద్ద హైదరాబాద్ వంటి నగరం లేదన్నారు. అన్నింటికంటే ఇక్కడున్న సానుకూల పరిస్థితులు ఎక్కడా లేవన్నారు. తమ వద్ద అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు.

## నిందితుని రక్షించే యత్నం: కోల్‌కతా హత్యాచారంపై రాహుల్ అనుమానాలు

- నిందితుడిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారన్న లోక్‌సభా ప్రతిపక్ష నాయకుడు
- ఆసుపత్రి, స్థానిక ప్రభుత్వ యంత్రాంగం తీరుపై సందేహాలు
- కాలేజీలోనే భద్రత లేకపోతే తల్లిదండ్రులు తమ కూతుళ్లను చదువుకు ఎలా పంపిస్తారని ప్రశ్న



**న్యూఢిల్లీ :** ఒక ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం ఘటనపై కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రి, స్థానిక అధికారులు వ్యవహరించిన తీరును లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. 'నిందితుని రక్షించే యత్నం జరుగుతోంది' అని రాహుల్ ఆరోపించారు. 'కోల్‌కతాలో ఒక జూనియర్ డాక్టర్ హత్యాచారం ఘటనపై సమస్త దేశం దిగ్భ్రాంతి చెందింది. ఆమెపై అమానుష కృత్యానికి సంబంధించిన వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. వైద్యుల సమాజంలో, మహిళల్లో అభద్రత వాతావరణం నెలకొన్నది' అని రాహుల్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 'బాధితురాలికి న్యాయం చేకూర్చడానికి బదులు నిందితుని కాపాడేందుకు జరిగిన ప్రయత్నం ఆసుపత్రిపైన, స్థానిక అధికార యంత్రాంగంపైన తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తోంది' అని ఆయన తెలిపారు. 'హథ్రాస్ నుంచి ఉన్నావ్ వరకు, కథువా నుంచి కోల్‌కతా వరకు' మహిళలపై నానాటికీ పెరుగుతున్న అఘాయిత్యాలపై ప్రతి పార్టీ, సమాజంలోని ప్రతి వర్గం తీవ్రంగా చర్చలు జరిపి, పటిష్ఠమైన చర్యలు తీసుకోవలసి ఉంటుందని రాహుల్ సూచించారు. ఒక ఆసుపత్రి వంటి ప్రదేశంలోనే వైద్యులకు రక్షణ కొరవడితే తల్లిదండ్రులు చదువుల కోసం తమ కుమార్తెలను ఎలా పంపగలరని

మిగతా 2లో

## కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయి: కేటీఆర్

- తెలంగాణ పల్లెల్లో పాలన పడకేసిందన్న కేటీఆర్
- పట్టణాల్లోనూ పరిస్థితి దారుణంగా ఉందన్న మాజీ మంత్రి



**హైదరాబాద్:** ప్రభుత్వాల నుంచి నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు సంక్షోభంలో ఉన్నాయన్న కేటీఆర్ తెలంగాణ పల్లెల్లో పాలన పడకేసిందని, పట్టణాల్లోనూ పరిస్థితి దారుణంగా తయారైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో పట్టణాలు, పల్లెలు కంపు కొడుతున్నాయన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పంచాయతీలకు, మున్సిపాలిటీ లకు ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాలు, పట్టణాల్లో పరిస్థితి దారుణంగా ఉందని పత్రికల్లో వచ్చిన కథనాలను ట్వీట్‌లో పొందుపరిచారు. ప్రజాపాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా? అని ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయ తీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన తాజా మాజీ సర్పంచ్ ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వానంగా మారడంతో..

మిగతా 2లో

## ఆ రెండు ప్రాజెక్టుల విషయంలో ఎపితో కలిసి పని చేస్తాం: ఉత్తమ్



**హైదరాబాద్:** ప్రాజెక్టుల సెఫ్టీని తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే నాగార్జున సాగర్, జూరాల, సింగూరు, కడెం ప్రాజెక్టుల రిపేర్లు పూర్తి చేశామని వివరించారు. ప్రాజెక్టుల మెయిన్‌టెనెన్స్ కోసం ప్రభుత్వం రూ.350 కోట్లు విడుదలు చేసిం దని వెల్లడించారు. కర్నాటక రాష్ట్రంలో భారీ వర్షాల కురవడంతో తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకొని

మిగతా 2లో

## కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికీ గృహజ్యోతి వర్తింపు - ఉప ముఖ్యమంత్రి భట్టి

- విద్యుత్ ఉత్పత్తికి అన్ని జాగ్రత్తలు తీసుకోండి - జెన్ కోలో టెక్నికల్ కమిటీ వేయండి
- విద్యుత్ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి



హైదరాబాద్: విద్యుత్ ఉత్పత్తి విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ట్రాన్స్ కో, జెన్ కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జెన్ కో నిర్వహించే విద్యుత్తు ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ వేయాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను

మిగతా 2లో

## మరో నిర్భయ ఘటన.. ఇంతకీ ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో ఏం జరిగింది..?



2

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు నిరాశ

- దర్యాప్తు జరుగుతుండగా బెయిల్‌కు నో
- తేల్చి చెప్పిన సుప్రీం కోర్టు
- లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్
- విచారణ 23కి వాయిదా



ఢిల్లీ: మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు చుక్కెదురైంది. తన అరెస్ట్‌కు వ్యతిరేకంగా కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. కేజ్రీకి మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని పేర్కొంది. ఈ మేరకు కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. సీబీఐ

మిగతా 2లో

## హైదరాబాద్‌లో హై అలర్ట్

2లో

## ఇక రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్‌లు షురూ

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- కెకె రాజీనామాతో ఉప ఎన్నిక
- సెప్టెంబర్ మూడున పోలింగ్




2

## ఫ్యూచర్ తెలంగాణ నినాదానికి మంచి రెస్పాన్స్ వచ్చింది: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్:** ఫ్యూచర్ తెలంగాణ నినాదానికి మంచి రెస్పాన్స్ వచ్చిందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌తో మంచి వాతావరణంలో చర్చలు ఫలప్రదంగా జరిగాయని కొనియాడారు. ఫారిన్ టూర్ నుంచి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. 11 రోజుల తరువాత సిఎం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో

మిగతా 2లో

# కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయి: కేటీఆర్

పల్లెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయన్నారు. 'పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? నాడు.. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయతీలకు ఠంచన్ గా రూ.275 కోట్లు విడుదల చేశాం.. నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1,800 మాజీ సర్పంచ్ లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు..! 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు..? ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2,100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు..?? 12,769 పంచాయతీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4,305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటి..???' అని ప్రశ్నించారు.

దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో.. పల్లెల్లో పాలన పూర్తిగా పడకేస్తే.. ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. గ్రేటర్‌తో పాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో.. మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాపాలనలో.. పల్లె ప్రగతికి పాతరేసి.. పట్టణ ప్రగతిని అడ్రస్ లేకుండా చేసిన మాట నిజం కాదా? అని నిలదీశారు. మున్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదని విమర్శించారు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మతులకు కూడా పైసలు లేకపోవడం దుర్మార్గం కాదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో అధ్వానంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారో చెప్పాలన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖకే ఈ స్థాయిలో నిధుల కొరత ఉంటే.. ఇక ఇతర శాఖల దుస్థితి ఏమిటన్నారు. ఆగస్ట్ 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి ఉందా?...కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నుంచి పురపాలక శాఖను ఇప్పటికైనా గట్టెక్కించే ధైర్యం ఉందా??... మున్సిపాలిటీల్లో దెబ్బతిన్న రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టే ఆలోచన ఉందా?? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు పచ్చగా కళకళలాడిన పల్లెలు, ప్రగతిపథంలో దూసుకుపోయిన పట్టణాలు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. మీ అసమర్థతకు, పాలనా వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనం ప్రస్తుత స్థితి అని... మీ చేతకానితనాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందనే విషయాన్ని మరిచిపోకండని కేటీఆర్ హెచ్చరించారు.

## కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికీ గృహజ్యోతి వర్తింపు - ఉప ముఖ్యమంత్రి భట్టి

ఈ కమిటీ క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసి పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. వారిచ్చిన నివేదిక ఆధారంగా జెన్ కో సీఎండీ నిర్ణయం తీసుకుని విద్యుత్తు ఉత్పత్తికి అంతరాయం రాకుండా చూడాల్సిందిగా ఆదేశించారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ -1లో జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయాలా? లేక కొత్తది కొనుగోలు చేయాలా? అనే అంశాన్ని టెక్నికల్ కమిటీకి పరిశీలిస్తోందని అన్నారు. డిసెంబర్ 2023కు ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు సంబంధించి తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి నివేదించాలని ఈ సందర్భంగా అధికారులకు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. నిర్ణయాలను అమలు చేసే సమయంలో సీఎండీలు తప్పనిసరిగా ఎనర్జీ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు.

జల విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఇందులో ఎలాంటి ఆలసత్వం వహించవద్దని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం గురించి ఆరా తీశారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి గృహ జ్యోతి పథకాన్ని వారికి వర్తింపచేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రక్రియ మొదలైందని చెప్పారు, అందులో 113 సబ్ స్టేషన్లకు స్థల సమస్య లేదని మిగతా వాటికి స్థలాలు కలెక్టర్లు కేటాయించాల్సి ఉందని చెప్పారు.

కాళేశ్వరం, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్ని మెగావాట్ల విద్యుత్ ను ఉపయోగిస్తున్నారు? అందుకు ఎంత మేర ఖర్చు అవుతోందో మొత్తం వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టంగా చెప్పారు. ఈ సమస్య సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## నిందితుని రక్షించే యత్నం: కోల్‌కతా హత్యాచారంపై రాహుల్ అనుమానాలు

మనం ఆలోచించవలసిన అగత్యాన్ని ఈ ఘటన కల్పిస్తోంది. నిర్భయ కేసు తరువాత తీసుకువచ్చిన కఠిన చట్టాలు కూడా అటువంటి నేరాల కట్టడిలో ఎందుకు విఫలం అవుతున్నాయి' అని రాహుల్ అన్నారు.దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేకెత్తిస్తున్న కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ ఘటన విషయంలో ఆసుపత్రితో పాటు స్థానిక ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుపై రాహుల్ విమర్శలు గుప్పించారు. "మృతురాలి కుటుంబానికి న్యాయం చేయడానికి బదులుగా నిందితులను రక్షించే ప్రయత్నాన్ని చూస్తుంటే ఆసుపత్రి, స్థానిక పరిపాలన యంత్రాంగంపై తీవ్రమైన సందేహాలు కలుగుతున్నాయి" అని రాహుల్ గాంధీ మండిపడ్డారు.

'మెడికల్ కాలేజీ లాంటి ప్రదేశంలోనే వైద్యులకు భద్రత లేకుంటే తల్లిదండ్రులు వారి కూతుళ్లను చదివించేందుకు బయటకు ఎలా పంపుతారు? నిర్భయ ఘటన తర్వాత కఠిన చట్టాలను తీసుకొచ్చినప్పటికీ ఇలాంటి నేరాలు ఎందుకు ఆగడం లేదు?" అని రాహుల్ గాంధీ నిలదీశారు. హత్రాస్ నుంచి ఉన్నావ్ ఘటన వరకు, కథువా నుంచి కోల్‌కతా హత్యాచారం ఘటన వరకు దేశంలో నిరంతరంగా మహిళలపై జరుగుతున్న నేర ఘటనలపై ప్రతి పక్షంతో పాటు సమాజంలోని ప్రతి వర్గం చర్చలు జరపాలని, కచ్చితమైన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు ఈ మేరకు హిందీలో 'ఎక్స్' వేదికగా స్పందించారు.

**ప్రియాంక గాంధీ ఏమన్నారంటే..**

కాగా, కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ మంగళవారం నాడు స్పందించారు. ఇది హృదయ విదారకమైన ఘటనగా ఆమె అభివర్ణించారు. త్వరితగతిన కఠినమైన చర్యలు తీసుకోవాలని పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. పని చేసే ప్రదేశంలో మహిళల భద్రత చాలా పెద్ద సమస్యగా మారిందని, ఈ సమస్యను అధిగమించేందకు తీవ్రమైన ప్రయత్నాలు అవసరమంటూ ఎక్స్ వేదికగా ఆమె స్పష్టం చేశారు.

## ఫ్యూచర్ తెలంగాణ నినాదానికి మంచి రెస్పాన్స్ వచ్చింది: మంత్రి శ్రీధర్ బాబు

మాట్లాడారు. విదేశాల్లో తెలంగాణకు మంచి ఎంకరేజ్ మెంట్ ఉందని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా ఉన్నారని, కాగ్నిజెంట్‌తో పాటు చాలు కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. మూసీనది పునర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. తాము ఎలాంటి భేషజాలకు వెళ్లకుండా అభివృద్ధి కోసం పని చేస్తున్నామని, విదేశీ పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించేలా చర్చలు జరిపామని, రాజకీయాలకు అతీతంగా విదేశాల్లో అందరినీ కలిశామని బాబు స్పష్టం చేశారు. ఐటి, ఇండస్ట్రీస్ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు నిరాశ

కేసులో బెయిల్ కోరుతూ కేజ్రీవాల్ ఇటీవలే సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని దేశ అత్యున్నత న్యాయ స్థానంలో సవాల్ చేశారు. ఈ కేసులో కేజ్రీ రెగ్యులర్ బెయిల్ కోసం పిటిషన్ వేసినట్లు ఆప్ న్యాయ బృందం సోమవారం తెలిపింది. దీంతో పాటు గతంలో ఈ కేసులో ట్రయల్ కోర్టు తనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్ పై హైకోర్టు స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ మరో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీం కోర్టు ఇవాళ విచారణ జరిపింది. ఇరువురి తరఫున వాదనలు విన్న ధర్మాసనం సీఎం కేజ్రీవాల్‌కు ఈ కేసులో మధ్యంతరం బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేజ్రీ పిటిషన్‌పై సమాధానాన్ని కోరుతూ సీబీఐకి నోటీసు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

## ఇక రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్‌లు షురూ

**హైదరాబాద్:** తెలంగాణ నుంచి రాజ్యసభ ఒకే ఒక స్థానానికి జరగనున్న ఉప ఎన్నికకు నేడు నోటిఫికేషన్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. దీంతో నేటి నుంచి ఈ నెల 21 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. బీఆర్ఎస్ సభ్యుడు కే కేశవరావు రాజీనామాతో ఏర్పడిన ఖాళీ ఏర్పడింది. ఈ స్థానానికి ఎన్నికయ్యే వారు 2026 ఏప్రిల్ 9 వరకు కొనసాగనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ పేర్కొన్నది. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ఆగస్టు 27న ప్రకటిస్తారు. ఒకవేళ ఎన్నిక అవసరమైతే.. సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లను లెక్కిస్తారు.ధ

## హైదరాబాద్‌లో హై అలర్ట్



**హైదరాబాద్ :** పంద్రాగస్టు నేపథ్యంలో భాగ్యనగరంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి నిఘా పెట్టారు. ప్రధాన ప్రాంతాలతో పాటు సమస్యాత్మక ఏరియాల్లో భారీగా పోలీసులను మోహరించారు. గ్రేటర్ పరిధిలోని మూడు పోలీసు కమిషనరేట్ పరిధిలలో ఆయా కమిషనర్ల ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాలలో పోలీసులు ముందస్తుగా తనిఖీలు ముమ్మరం చేశారు. గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించనున్న నేపథ్యంలో గోల్కొండ ప్రాంతంతో పాటు అటువైపుగా వెళ్లే దారుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అడుగడుగునా సోదాలు నిర్వహిస్తున్నారు.

నగరంలోని అన్ని ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశారు. బంగ్లాదేశ్ అల్లర్ల నేపథ్యంలో ఇంటెలిజెన్స్ హెచ్చరికల మేరకు గతంలో ఎన్నడూలేని విధంగా పోలీసులను మోహరించి. ప్రతి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేశారు. పోలీసు బలగాలతో పాటు సుమారు రెండువేల మంది ప్రత్యేక దళాలతో నగరాన్ని జల్లెడ పడుతున్నారు.

నగరంలోని ప్రతి ప్రాంతంలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలలో నిక్షిప్తమైన చిత్రాలతో పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు. ఎవరైన అనుమానాస్పదంగా సంచరించినా అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బ్రిడ్జిలు,ఫ్లై ఓవర్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నారు.


# మరో నిర్భయ ఘటన.. ఇంతకీ ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో ఏం జరిగింది..?

అత్యాచారం, హత్యకు గురైన ట్రైనీ డాక్టర్ పోస్ట్‌మార్టం నివేదికలో నమ్మలేని భయంకర నిజాలు వెలుగులోకి వస్తున్నాయి.. ఆమె ప్రైవేటు పార్టులపై గాయాలు చేసి దారుణంగా చంపినట్లు పోస్టుమార్టం నివేదిక వెల్లడించింది. మృతురాలి ప్రైవేట్ భాగాలలో లోతైన గాయం కనిపించిందని.. బాధితురాలిని దారుణంగా ఉక్కిరిబిక్కిరి చేసి చంపేసినట్లు వైద్యులు నిర్ధారించారు.

వైద్యో నారాయణో హరిః వైద్యులు దేవుళ్లతో సమానం అని అర్థం. అలాంటి వైద్యులకే రక్షణ లేకుండా పోతే..? ప్రాణం పోయాల్సిన వైద్యుల ప్రాణాలు తీసుకుంటూ పోతే..? అవును.. మీరు వింటున్నది అక్షరాల నిజమే. మరికొద్ది రోజుల్లో స్టెతస్కోప్ పట్టుకుని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ట్రైనింగ్ అవుతున్న వైద్యవిద్యార్థినిని అత్యంత కిరాతకంగా పొట్టనబెట్టుకున్నాడు ఓ కీచకుడు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో జరిగిన ఈ అమానుష ఘటన యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. కోల్‌కతాలోని ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌ను దారుణంగా అత్యాచారం చేసి చంపేశారు. ఈ అమానవీయ ఘటన కోల్‌కతానే కాకుండా దేశం మొత్తాన్ని ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురి చేసింది.ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ చేయాలని కలకత్తా హైకోర్టు మంగళవారం ఆదేశించింది. ఘటన జరిగి ఐదు రోజులు అయినప్పటికీ, దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నది. కేసు డైరీని, ఇతర డాక్యుమెంట్లను సీబీఐకి అప్పగించాలని ఆదేశించింది. విధుల బహిష్కరణను విరమించుకోవాలని, రాష్ట్రంలో ఆందోళనలు చేస్తున్న వైద్యులను చీఫ్ జస్టిస్ శివజ్ఞానం నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం కోరింది. కేంద్రమంత్రి నడ్డా తమ డిమాండ్లకు అంగీకరించడంతో నిరసనలను విరమిస్తున్నట్టు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. అయితే ఈ విషయంలో అసోసియేషన్‌లో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో సమగ్రమైన ప్రొటెక్షన్ యాక్ట్‌ను తీసుకొచ్చే వరకు తమ ఆందోళన కొనసాగించాలని ఎయిమ్స్ ఆస్పత్రి రెసిడెంట్ డాక్టర్స్, ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ నిర్ణయించాయి. అటు కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ హత్యాచారం కేసుపై సీబీఐ దర్యాప్తు మొదలుపెట్టేసింది. బుధవారంనాడు సీబీఐ స్పెషల్ టీమ్ కోల్‌కత్తా చేరుకుంది.2024, ఆగస్టు 9న ట్రైనీ డాక్టర్.. ఆర్‌జీకర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో నైట్ డ్యూటీలో ఉంది. బాధితురాలు భోజనం చేసిన అనంతరం విశ్రాంతి తీసుకోవడానికి చెస్ట్ డిపార్ట్‌మెంట్ సెమినార్ హాల్‌కు వెళ్లింది. ఆ తర్వాత శవమై కనిపించింది. అత్యంత దారుణమైన స్థితిలో మృతదేహం ఉండడం అందరినీ కలచివేసింది. విచారణ చేసిన పోలీసులు ఈ నేరానికి పాల్పడిన సంజయ్ రాయ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఇప్పటికే ఈ కేసులో పలువురిని పోలీసులు విచారించారు.అత్యాచారం, హత్యకు గురైన ట్రైనీ డాక్టర్ పోస్ట్‌మార్టం నివేదికలో నమ్మలేని భయంకర నిజాలు వెలుగులోకి వస్తున్నాయి.. ఆమె ప్రైవేటు పార్టులపై గాయాలు చేసి దారుణంగా చంపినట్లు పోస్టుమార్టం నివేదిక వెల్లడించింది. మృతురాలి ప్రైవేట్ భాగాలలో లోతైన గాయం కనిపించిందని.. బాధితురాలిని దారుణంగా ఉక్కిరిబిక్కిరి చేసి చంపేసినట్లు వైద్యులు నిర్ధారించారు. గొంతు నులిమి చంపడంతో.. ఆమె థైరాయిడ్ కార్టిలేజ్ విరిగిపోయినట్లు గుర్తించారు. ఆగస్టు 9వ తేదీ శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి 5 గంటల మధ్య అత్యాచారం, హత్య జరిగినట్లు వైద్యుల పోస్టుమార్టం నివేదించింది.పోస్టుమార్టం రిపోర్టు ప్రకారం.. మృతురాలి ఛాతి, పెదవులు, వేళ్లు, ఎడమ కాలికి గాయాలు ఉన్నాయి. బాధితురాలి నోరు మూసేసి.. కేకలు వేయకుండా నోరు, ముక్కు మూసి.. ఆమె తలను గోడకు లేదా నేలపై అదిమిపట్టినట్లు వైద్యులు నిర్ధారించారు. అసహజ లైంగిక చర్య.. పాశవిక దాడి కారణంగా అంతర్గత అవయవాలలో లోతైన గాయం అయినట్లు గుర్తించారు.దుర్మార్గుడి దాడిని అడ్డుకునేందుకు చేసిన ప్రయత్నంలో మృతురాలి ముఖానికి గోటితో చేసిన గాయాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఆమె కళ్లు, నోరు, అంతర్గత అవయవాల నుంచి రక్తస్రావం జరిగినట్లు పోస్టుమార్టం రిపోర్ట్‌ని బట్టి తెలుస్తోంది. అయితే ఆమె కళ్లకు ఎందుకు గాయాలు అయ్యాయో నిర్ధారణ కాలేదు. అత్యాచారం.. హత్య అనంతరం ఆమె మృతదేహాన్ని ఆసుపత్రి సెమినార్ హాల్‌లో గుర్తించారు. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌ను అరెస్టు చేసి విచారిస్తున్నారు.ట్రైనీ డాక్టర్ అత్యాచారం.. హత్యపై జూనియర్ డాక్టర్లు భగ్గుమన్నారు. ఈ హత్యోదంతంపై డాక్టర్లు, విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ దారుణ ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేశారు. ఆసుపత్రుల్లో వైద్యులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. భద్రతకు సంబంధించిన డిమాండ్లను పరిష్కరించే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామన్నారు. మెడికోల ఆందోళనలతో ఆర్ జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ దద్దరిల్లిపోయింది. దీంతో కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు రెండు రోజుల్లోనే నిందితుడిని గుర్తించారు.ట్రైనీ డాక్టర్ పై అఘాయిత్యం సమయంలో నిందితుడు సంజయ్ రాయ్ కి చెందిన హెడ్ సెట్ పడిపోయింది. ఇది గుర్తించని సంజయ్ ఆ ఇన్సిడెంట్ తరువాత అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మృతదేహం బయటపడ్డాక అందరిలాగా తాను కూడా అయ్యో పాపం అంటూ సానుభూతి ఒలకబోశాడు. అయితే, హత్యా స్థలాన్ని నిశితంగా పరిశీలించిన పోలీసులకు హెడ్ సెట్ దొరికింది. అది మృతురాలిది కాదని తేలడంతో నిందితుడిదే అయ్యుంటుందని విచారణ చేపట్టారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలించగా ఘటనా స్థలంలో సంజయ్ కనిపించాడు. హత్యా స్థలంలో దొరికిన హెడ్ సెట్ కూడా అతడిదేనని తేలడంతో సంజయే ఈ దారుణానికి ఒడిగట్టాడని నిర్ధారణకొచ్చారు. పోలీసుల విచారణలో సంజయ్ నేరం అంగీకరించారు.ట్రైనీ డాక్టర్‌పై దారుణానికి ఒడిగట్టిన అనంతరం నిందితుడు సంజయ్ రాయ్ ఇంటికి వచ్చి సాక్ష్యాలను నాశనం చేసేందుకు ప్రయత్నించాడు. తన దుస్తుల్ని ఉతికి పడుకున్నాడని తేలింది. అయితే, నిందితుడి షూపై రక్తపు మరకలు ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మరెవరికైనా సంబంధం ఉందా అని ఆరా తీస్తున్నారు. పోలీసుల విచారణలో అతడి గురించి విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు బెంగాల్ పోలీస్ విభాగంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందంలో వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు. పోకిరీ చేష్టలతో మహిళా సహోద్యోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తించినట్లు తేలింది. విచారణలో చేసిన తప్పునకు ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదని తెలిసింది. నిందితుడు.. తనను ఉరితీయాలనుకుంటే.. తీయండి.. అంటూ కరకుగా చెప్పడంతో పోలీసులు సైతం ఖంగుతిన్నారు.నిందితుడు సంజయ్ రాయ్ ఆసుపత్రి ఉద్యోగి కాదు. అయినా క్యాంపస్‌లోని భవనాల్లో తరచుగా కనిపించేవాడని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, విపత్తులు సహా వివిధ రకాల పనుల్లో పోలీసులకు సహాయం చేయడానికి నియామకమైన కాంట్రాక్టు ఎంప్లాయ్. 2019లో కోల్‌కతా పోలీసుల డిజాస్టర్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌లో వాలంటీర్‌గా చేరాడు. అయితే ఆ తర్వాత పోలీసు సంక్షేమ విభాగానికి మారాడు. ఆ తర్వాత ఆర్‌జీకర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని పోలీసు అవుట్‌పోస్ట్‌లో డ్యూటీ చేసేవాడు. ఇక్కడ రాయ్.. పోలీసుగా చెలామణి అవుతూ అక్రమాలకు పాల్పడేవాడని పోలీసులు తెలిపారు.ధఅయితే సంజయ్‌రాయ్ కాండక్ట్ కూడా అంత బాగా ఏమీ లేదు. ఎప్పటి నుంచో అతడి ప్రవర్తన చెడుగానే ఉంది. నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని పోలీసుల ఎంక్వైరీలో తేలింది. అతడి బ్యాడ్ బిహేవియర్ వల్లే ముగ్గురు భార్యలూ అతడిని విడిచిపెట్టేశారు. ఒక భార్య క్యాన్సర్‌తో కన్నుమూసింది. నిందితుడు తరుచూ తాగిన మత్తులో అర్ధరాత్రి ఇంటికి వస్తుండేవాడని స్థానికులు తెలిపారు.ట్రైనీ డాక్టర్ హత్యాచారం ఘటనపై పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు సైతం వేడెక్కాయి.. తృణముల్ ప్రభుత్వంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తంచేసింది.ఈ కేసును సీబీఐకి అప్పగించడంలో మమత సర్కారు ఎందుకు ఆలస్యం చేసిందంటూ విమర్శించింది. కేసు విచారణలో మొదటి 48 గంటలు అత్యంత కీలకమని, కానీ రాష్ట్ర పోలీసులు అలసత్వం, మమత సర్కారు ఆలస్యం చూస్తుంటే మొదట ఈ కేసు విషయంలో ఏ మాత్రం సీరియస్‌గా వ్యవహరించలేదని విషయం స్పష్టంగా అర్థమవుతోందని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా విమర్శించారు. కాషాయదళం క్యాండిల్ మార్చ్, నిరసనలు చేపట్టింది.నిజానికి ఈ కేసులు 5 రోజుల్లోగా విచారించి నిందితులెవరో తేల్చాలని కోల్‌కత్తా పోలీసులకు మమత ఆదేశించారు. అయితే ఈ దశలో జోక్యం చేసుకున్న హైకోర్టు కేసు విచారణలో ఏ మాత్రం పురోగతి లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఇది కచ్చితంగా సాక్ష్యాధారాలను చెరిపేయడానికి కారణం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్టు, ఈ విషయంలో హాస్పటల్ నిర్లక్ష్యంపై కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతే కాదు.. తక్షణం ఈ కేసును సీబీఐకి బదిలీ చెయ్యాలని కూడా ఆదేశించింది.ఘటన జరిగిన శుక్రవారంనాడు ఉదయం అత్యాచారం, హత్యకు గురైన ట్రైనీ డాక్టర్ తండ్రికి కేజీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ట్రైనీ డాక్టర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆస్పత్రి వర్గాలు ఆయనకు ప్రాథమిక సమాచారం ఇచ్చారు. అయితే నేరుగా ఆస్పత్రికి వెళ్లి చూశాక.. అక్కడ జరిగింది ఏంటో మాకు అర్థమయ్యిందంటూ ట్రైనీ డాక్టర్ తండ్రి కన్నీటి పర్యంతమయ్యారు. అయితే ఆ ఫోన్ కాల్ చేసిన వ్యక్తి.. తాను ఎవరన్న విషయం కూడా చెప్పలేదని తెలిపారు. తమ కుమార్తె ముఖాన్ని చూపించాలని వేడుకన్నా.. దాదాపు 3 గంటల నిరీక్షణ తర్వాతే ఆస్పత్రి వర్గాలు లోపలికి వెళ్లి ముఖాన్ని చేసేందుకు అనుమతి ఇచ్చారని తెలిపారు. ఒక ఫొటో తీసుకునేందుకు మాత్రమే అనుమతి ఇచ్చారని.. బయట ఉన్న వారికి ఆ ఫొటో మాత్రమే చూపినట్లు వెల్లడించారు. ఆ సమయంలో ట్రైనీ డాక్టర్ శరీరంపై వస్త్రాలు ఏమీ లేవని తెలిపారు. ఘటనా స్థలి దగ్గర సాక్ష్యాధారాలను తారుమార్చేందుకు ఆస్పత్రి సిబ్బంది ప్రయత్నించినట్లు దీని ద్వారా తేటతెల్లం అవుతోంది. దీనిపై సమగ్ర విచారణ జరపాలంటూ పశ్చిమ బెంగాల్ డాక్టర్ల ఫోరమ్ మంగళవారంనాడు సీబీఐకి ఓ వినతి పత్రాన్ని అందజేసింది. ఈ ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీ ప్రాంగణాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని వైస్ ఛాన్సలర్లకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.గతంలో ఢిల్లీలో నిర్భయ ఘటనలానే.. ఇప్పుడు కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారణ ఘటన కూడా యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. ఇటు జాతీయ మీడియాతో పాటు అటు అంతర్జాతీయ మీడియా కూడా ఈ ఇన్సిడెంట్‌పై ఫుల్ ఫోకస్ చేశాయి. నిర్భయ ఘటన తర్వాత ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన చట్టాలు తీసుకొచ్చినా.. ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి.మరింత కఠిన చట్టాలను తీసుకురావడంతో పాటు.. వాటిని పాలకులు అంతే కఠినంగా అమలు చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అర్ధరాత్రి వేళ ఆడది ఒంటరిగా తిరిగిన రోజే దేశానికి నిజమైన స్వాతంత్రమని గాంధీజీ కలలు కన్నారు. మరి దేశం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ.. గాంధీజీ కల సాకారం ఇంకా ఎంత దూరంలో ఉందో? ఇప్పటికైతే సమాధానం లేని ప్రశ్నగానే ఉంది.

ఈ కేసులో సీబీఐ దర్యాప్తు మొదలు పెట్టిన నేపథ్యంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ట్రైనీ డాక్టర్‌పై గ్యాంగ్ రేప్ జరిగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె డెడ్‌బాడీకి నిర్వహించిన పోస్ట్ మార్టంలో అధిక మొత్తంలో వీర్యం ఉన్నట్లు గుర్తించడమే ఈ అనుమానాలకు కారణం. ఆమె శరీరంలో 150 మిల్లీ గ్రాముల వీర్యం ఉన్నట్లు ఆమె తల్లిదండ్రులు కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి తమ కుమార్తెపై ఒకరి కంటే ఎక్కువ మంది గ్యాంగ్ రేప్‌కు పాల్పడినట్లు వారు ఆరోపిస్తున్నారు.

## థాయిలాండ్ ప్రధానిపై వేటు



**బ్యాంకాక్ :** నైతిక నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణపై థాయిలాండ్ ప్రధాని స్రెట్టా థావిసిన్‌ను ఒక న్యాయస్థానం బుధవారం పదవిలో నుంచి తొలగించింది. ఒక వారం క్రితం ప్రధాన ప్రతిపక్షం రద్దుకు కోర్టు ఆదేశించిన తరువాత థాయ్ రాజకీయాల్లో మరింత సంక్షోభానికి దారి తీసింది. ఒక కోర్టు అధికారికి లంచం ఇవ్వజూపారనే అభియోగంపై జైలు శిక్ష అనుభవించిన ఒకరిని క్యాబినెట్ మంత్రిగా నియమించినందుకు స్రెట్టాపై రాజ్యాంగ న్యాయస్థానం ఈ చర్య తీసుకున్నది. కోర్టు 5:4తో స్రెట్టాపై ఈ తీర్పు వెలువరించింది. కొత్త ప్రధానిని పార్లమెంట్ ఆమోదించేంత వరకు ఆపద్ధర్మ ప్రాతిపదికపై మంత్రివర్గం కొనసాగుతుంది. ఆ ఖాళీని భర్తీ చేసేందుకు పార్లమెంట్‌కు ఎటువంటి గడువూ లేదు. ఏప్రిల్‌లో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో పిచిత్ చుయెన్‌బాన్‌ను ప్రధాని కార్యాలయం (పిఎంఒ)లో ఒక మంత్రిగా స్రెట్టా నియమించారు.మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రాకు ప్రమేయం ఉన్న ఒక కేసులో ఒక సరకుల సంచీలో 20 లక్షల బహత్‌లు (55 వేల అమెరికన్ డాలర్లు) నగదుతో ఒక న్యాయమూర్తికి లంచం ఇవ్వజూపారనే ఆరోపణపై పిచిత్‌ను విచారించిన అనంతరం కోర్టు ధిక్కరణ అభియోగాలపై ఆయనను 2008లో ఆరు నెలల పాటు జైలులో ఉంచారు. మంత్రిగా నియుక్తుడైన కొన్ని వారాలకు ఆ ఘటనపై వివాదం తిరిగి రేగగా పిచిత్ తన పదవికి రాజీనామా చేశారు. పిచిత్ ఇప్పటికే జైలు శిక్ష అనుభవించినప్పటికీ సుప్రీం కోర్టు ఆదేశానుసారం ఆయన ప్రవర్తన అనైతికమని కోర్టు వ్యాఖ్యానించింది. తన క్యాబినెట్ నియామకాలకు సంబంధించి మంత్రుల అర్హతలను ముందుగా తెల్చుకోవలసిన ఏకైక బాధ్యత ప్రధానిగా స్రెట్టాదేనని కోర్టు స్పష్టం చేసింది. పిచిత్ గతం గురించి ఆయనకు తెలుసునని, కాని పదవిలో నియమించారని, అందువల్ల ఆయన నైతిక నిబంధనావళిని ఉల్లంఘించారని కోర్టు తీర్పులో పేర్కొన్నది.

## ఆ రెండు ప్రాజెక్టుల విషయంలో ఎపితో కలిసి పని చేస్తాం: ఉత్తమ్

పోయిన విషయం తెలిసిందే. ఇప్పుడు తెలంగాణలోని ప్రాజెక్టుల పరిస్థితి ఏంటని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల విషయంలో ఎపి ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని తెలియజేశారు. ఈ ప్రాజెక్టుల్లో బురద, ఇసుక తొలిగింపు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

అన్ని డ్యామ్‌లను మేడిగడ్డతో పోల్చొద్దని, మేడిగడ్డ డిజైన్ బాగోలేదని, నాసిరకంగా నిర్మించారని, మెయిన్‌టెనెన్స్ బాగోలేకపోవడంతో కుంగిపోయిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు . తెలంగాణలో ప్రాజెక్టుల సేఫ్టీని మానిటరింగ్ చేసేందేకు డ్యామ్ సేఫ్టీ అధికారి ఇంజనీరింగ్ చీఫ్‌గా నాగేందర్ రావు ఉన్నారని తెలియజేశారు. ప్రాజెక్టుల్లో సమస్యలు వస్తే ఆయన కింది స్థాయి అధికారులకు సలహాలు, సూచనలు చేస్తారని తెలిపారు.

# ది క్రౌన్ విలాస్ ప్రారంభోత్సవం








**సంగారెడ్డి ఆగస్టు 14(డైలీ రిపోర్ట్):** పటాన్చెరు సమీపంలో రామేశ్వరం బండలో గల పూర్తి హెచ్ఎండిఏ లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటీ, కలిగి ఉన్న ఉన్న ఏకైక ప్రాజెక్ట్ ఐటి కంపెనీలకు ఫార్మా కంపెనీలకు అతి సమీపంలో మరియు ఔటర్ రింగ్ రోడ్డుకు కూతవేటు దూరంలో ఉండడం విశేషం. ది క్రౌన్ విల్లాస్ వారు వారి సౌజన్యంతో అతి తక్కువ ధరలకే సామాన్య మానవులకు కూడా కొనే అందుబాటు ధరల్లో ది క్రౌన్ విల్లాస్ వారు అందిస్తున్నారు. అదే విధంగా బుధవారం నాడు ముఖద్వారం ఎదుట గణపతి విగ్రహ ప్రతిష్ట మరియు యాగం యజ్ఞం మొదలుకొని పేదలందరికీ అన్నదాన కార్యక్రమాల్లో చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు బిల్డర్ అసోసియేషన్ మెంబర్స్ అందరూ ఇందులో పాల్గొన్నారు. అలాగే కంపెనీ సభ్యులు రాఘవరావు, మరియు నారాయణ, కంపెనీ యాజమాన్యంతదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం పట్టివేత



**సంగారెడ్డి ఆగస్టు 14(డైలీ రిపోర్ట్) :** డిఫెన్స్ బాటిళ్లలో నకిలీ మద్యాన్ని నింపి అమ్మకాలు చేపట్టే ప్రయత్నాలను మెదక్ జిల్లా ఎక్సైజ్ అండ్ ఎన్ పోర్స్ మెంట్ పోలీసులు భగ్నం చేశారు. కర్నాటక బీదర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు డిపెన్స్ బాటిళ్లను పోగుచేసి వాటిలో తక్కువ క్వాలిటీ కలిగిన మద్యాన్ని నింపారు. ఎవ్వరికి అనుమానం రాకుండా డిఫెన్స్ మద్యం బాటిళ్లలాగా తయారు చేసి తెలంగాణలో అమ్మకాలు చేపట్టడానికి బీదర్ జిల్లా నుంచి జహీరాబాద్ కు వచ్చారు. బీదర్–మెదక్ రహదారి, జహీరాబాద్ ప్రాంతంలో ఒక వాహనంలో మద్యం బాటిళ్లను తీసుకువచ్చి అమ్మకాలకు ప్రయత్నాలు చేస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. బీదర్ కు చెందిన అంబుదాస్, అభిషేక్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. చాలా చోట్ల డిపెన్స్ బాటిళ్లను జమచేసి వాటిలో నకిలీ మద్యం నింపి అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకోవడానికి ఈ ప్రయత్నాలు చేశామని నిందితులు అంగీకరించారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎన్ పోర్స్ మెంట్ సీఐ పి.వీణారెడ్డి, సీ.హెచ్.చంద్రశేఖర్, ఎ.అనిల్ కుమార్ లు మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. నకిలీ డిపెన్స్ బాటిళ్లను పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ పోర్స్ మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి, మెదక్ డిప్యూటీ కమీషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డిలు అభినందించారు.

## వరకట్న వేధింపులు ఆపాలంటూ

# అత్తారింటి ముందు ధర్నా

- పోకిరి పోలీస్ మామ వేధింపులు తట్టుకోలేకపోతున్నా
- 2 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసిన తర్వాతనే సంసారానికి రావాలని భర్త వేధింపులు



**బాలాపూర్ ఆగస్టు 14(డైలీ రిపోర్ట్ ):** ఇరువురి సమక్షంలో అంగరంగ వైభవంగా పెళ్లి జరుపుకొని ఆనందంగా ఉన్న కుటుంబంలో నెల రోజులు గడవక ముందే వరకట్నం చిచ్చు పెట్టిన ఆడపడుచు మామ. వివరాల్లోకెళితే రంగారెడ్డి జిల్లా బడంగ్పేట్ కార్పొరేషన్ లక్ష్మి నగర్ లో నివాసముండే చంద్రనాయక్ కళావతి కూతురు ఉమచౌహాన్ నీ పెద్దల సమక్షంలో మీర్పేట్ మిథిలా నగర్ వాసి సీతారాంనాయక్ రెండవ కుమారుడు కిరణ్ కుమార్ తో 2023 జూన్ 14న నిశ్చితార్థం, సెప్టెంబర్ 8న నాదర్గుల్లోని తోట యెట్టరెడ్డి గార్డెన్లో వైభవంగా వివాహం జరిపించడం జరిగింది. కట్న కానుకల కింద 20 తులాల బంగారం, రెండు ఎకరాల భూమి, ఇంటి ఫర్నిచర్ కు లక్ష రూపాయలు, ఆడపడుచు కట్నం 50,000 వేలు ఇవ్వడం జరిగింది. మంచిగా ఉన్న కుటుంబంలో నెల గడవకముందే ఆడపడుచు, మామ 11 నెలలుగా రెండు ఎకరాల భూమి తక్షణమే మా పేరున రిజిస్ట్రేషన్ చేయాలంటూ ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారని ఎన్ని పోలీస్ స్టేషన్లో తిరిగిన న్యాయం జరగకపోవడంతో అత్తవారి ఇంటి ముందు న్యాయం కోసం కుటుంబ సభ్యులతో నిరసనకు దిగిన ఉమాచౌహన్. పోలీస్ అధికారులు ఉన్నది పేద ప్రజలకు న్యాయం చేయడానికి కానీ ఒక పోలీసు కుటుంబంలోనే ఇంత అన్యాయం జరుగుతున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, నా భర్త టీకేఆర్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కొలువు చేస్తున్నాడని చెప్పడానికి కూడా సిగ్గుగా ఉందని, సొంత కుటుంబానికి న్యాయం చేసుకోలేకపోతున్న కిరణ్ కుమార్ కు తక్షణమే పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చి నాకు న్యాయం చేయాలని, న్యాయం చేయని యెడల అత్తింటి ముందు నేను ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని మీడియాతో తెలిపిన ఉమా చౌహన్.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం

- ఈత చెట్లను నాటిన ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి
- కల్లుగీత కార్మిక సంఘం నాయకులు





**హత్నూర,ఆగస్టు (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా హత్నూర షేర్ ఖాన్ పల్లి లో మాజీ సర్పంచ్ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత చెట్లను నాటడం జరిగింది, ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జోగిపేట్ ఎక్సైజ్ సర్కిల్ సిఐ సాగర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో కల్లుగీత కార్మికులు గౌడ సోదరులు ఈత తాటి వనాలను పెంచాలని రాబోయే రోజులలో యువతకు ఉపాధి కల్పించేందుకు ఈ యొక్క కార్యక్రమం ఎంతో తోడ్పాటు నిస్తూ గౌడ సోదరులకు ఉపాధి కల్పిస్తుందని వారు అన్నారు. ప్రతి గౌడ సోదరుడు తమ పరిధిలో 50 ఈత చెట్టు తగ్గకుండా నాటాలని వారు పిలుపునిచ్చారు. ఈత చెట్లు పెంచాలనుకునే ఆసక్తిగల గౌడ సోదరులు తమ ఎక్సైజ్ శాఖను సంప్రదిస్తే ఉచితంగా ఈత మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఎక్సైజ్ ఎస్సై సందీప్ రెడ్డి. సిబ్బంది కృష్ణ ,యూసుఫ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హత్నూర మండల కన్వీనర్ రవి గౌడ్. నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్ గౌడ్, మల్లేశం గౌడ్, నాగన్న గౌడ్, ప్రదీప్ గౌడ్, నిఖిల్ గౌడ్, భూమేశ్వర్ గౌడ్, భానుచందర్ గౌడ్ ,అనిల్ గౌడ్, నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా అభయారణ్యంను సందర్శించిన ఐఏఎస్ అధికారుల బృందం









**సంగారెడ్డి, ఆగష్టు 14 (డైలీ రిపోర్ట్) :** సంగారెడ్డి జిల్లా మంజీరా బ్యారేజ్ సమీపంలో ఉన్న మంజీర అభయారణ్యాన్ని రాం సార్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపినట్ల స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ సీనియర్ అధికారి ప్రశాంతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సౌభాగ్యత మిషన్ కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన రెండు రోజుల వర్క్ షాప్లో భాగంగా స్టడీ టూర్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఐఏఎస్ అధికారుల బృందం సీనియర్ ఐఏఎస్ అధికారిణి ప్రశాంతి ఆధ్వర్యంలో మంజీరా బ్యారేజ్ సమీపంలోని, మంజీరా అభయారణ్యంను సందర్శించారు. బయోడైవర్సిటీ కార్యక్రమాలలో భాగంగా మంజీరా అభయారణ్యాన్ని ప్రాంసర్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మంజీరా అభయారణ్యం మంజీరా నదిలో మొత్తం తొమ్మిది దీవులతో 550 ఎకరాలలో విస్తరించి ఉన్నట్లు తెలిపారు ఎన్నో రకాల పక్షులు సుమారు 300 రకాల పక్షులు, 160 రకాల ఇతర జీవులు, ఈ దీవులలో నివసిస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఎన్నో అరుదైన జాతుల పక్షులు సైతం, మంజీరా అభయారణ్యం వైల్డ్ లైఫ్ శాంక్చురి లో ఎన్నో రకాల జీవ వైరుధ్యాల జీవులు ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం, శీతాకాలం, వేసవికాలంలో ఆయా సీజన్లకు అనుగుణంగా వివిధ రకాల వలస పక్షులు మంజీరా నది మధ్యలో ఉన్న, ఈ తొమ్మిది దీవులకు వలస వస్తున్నట్లు తెలిపారు. రాంసార్గుర్తింపు వల్ల మంజీరా అభయారణ్యం ప్రపంచ స్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బోటుపై ఐఏఎస్ అధికారుల బృందం మంజీరా అభయారణ్యంలోని 9 దీవుల సముదాయంలో విస్తరించి ఉన్న వైల్డ్ లైఫ్ శాంక్చురిని సందర్శించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ను కేంద్ర బృంద సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమం లో కేంద్ర బృంద సభ్యులు కీర్తి మాన వస్తీ, కల్వైరసన్, డాక్టర్ జాన్సె మాత్యు, వికాస్ చంద్రగుప్త, శ్రీకాంత్, డాక్టర్ మనోజ్, చంద్రం సింగ్, రాంబాబు, సంబంధిత బృందం సభ్యులు,సంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమీన్పూర్‌లో హర్ ఘర్

# తిరంగా యాత్ర ర్యాలీ



**అమీన్ పూర్,ఆగస్టు 14 ( డైలీ రిపోర్ట్):** అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి , మరియు నాయకులు కార్యకర్తలు ఎల్లంకి కాలేజ్ విద్యార్థులు విద్యార్థినిలు మరియు కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## జాతీయ జెండాలను పంపిణి చేసిన పోస్టల్ అధికారులు



**సంగారెడ్డి,ఆగష్టు 14 (డైలీ రిపోర్ట్) :** హర్గర్ తిరంగా సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చెన్నూరి రూపేష్ లకు వారి వారి కార్యాలయాలలో జాతీయ జెండాలను పోస్టల్ అధికారులు అందజేశారు. జాతీయ జెండా తో పాటు తెలంగాణ చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ పివిఎస్ రెడ్డి పంపిన 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు సంబంధించిన ఉత్తరాల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్మాస్టర్ పరమేశ్వర్, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్ బిసిఓ ఇంచార్జ్ రమావత్ సురేష్, తపాలా సిబ్బంది కామేష్, రామకృష్ణ, భాస్కర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

- విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు
- స్వచ్ఛదనం-పచ్చదనం నిరంతరం కొనసాగాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి






**సంగారెడ్డి, ఆగష్టు 14 (డైలీ రిపోర్ట్) :** వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వ్యాధులు ప్రబలకముందే క్షేత్రస్థాయిలో అన్ని చోట్ల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని హితవు పలికారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పచ్చదనం - పరిశుభ్రత అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి సీ.ఎస్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఆయా జిల్లాల వారీగా మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో ఈ సీజన్లో ఇప్పటివరకు 3698 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని తెలుపుతూ, వేగంగా విస్తరిస్తున్న13 జిల్లాలలో ఈ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఓపెన్ ప్లాట్లు, జనావాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయించాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు తెప్పించుకుని నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, పీ.హెచ్.సీ ల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే ఈ బృందాలు తక్షణమే స్పందించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని నివాస గృహాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో డ్రై డే చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాలలో నిలువ నీరు, చెత్త చెదారం లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతతో కూడిన భోజనం అందిస్తూ, ప్రతి ఒక్కరు చేతులు శుభ్రంగా కడుక్కునేలా వారికి జాగ్రత్తలు సూచించాలని, విద్యార్థులు ఆరోగ్యాల పట్ల అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరి ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పాటు ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదయ్యే సీజనల్ కేసుల వివరాలను కూడా సేకరించాలని ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ను సందర్శించి, నిబంధనలకు అనుగుణంగానే నిర్వహిస్తున్నారా? అన్నది పరిశీలించాలన్నారు. అవసరం లేకపోయినా టెస్టుల పేరుతో ప్రజలను ఆర్థికంగా నష్టపరుస్తూ, డెంగ్యూ వంటి వ్యాధుల పేరిట అనవసర భయాందోళనలకు గురిచేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగానే ఫీజులు వసూలు చేసేలా పర్యవేక్షణ జరపాలని, ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా ఫీజుల వివరాలతో కూడిన బోర్డులు ఉండేలా చూడాలన్నారు. కాగా, ఈ నెల 5 నుండి 9 వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ఎంతో సత్ఫలితాలు అందించిందని సీ.ఎస్ శాంతికుమారి అన్నారు. దీనిని నిరంతరం కొనసాగిస్తూ, పల్లెలు, పట్టణాలలో పారిశుధ్య వ్యవస్థను మరింతగా మెరుగుపర్చేలా, పచ్ఛదనాన్ని పెంపొందించేలా చొరవ చూపాలని అన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీతారామ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ పనులను

# సమీక్షించిన తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 14 (డైలీ రిపోర్ట్) :** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్ తో కలసి ములకలపల్లి మండలం పూసగూడెం సీతారామ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పనుల ను పరిశీలించారు. గురువారం ఆగస్టు 15 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభోత్సవం చేయనున్న సీతారామ ఎత్తిపోతల పథకం పైలాన్ పనులు, పూజ జరుగు ప్రదేశం మరియు పాత్రికేయుల సమావేశం జరుగు ప్రదేశం ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా అధికారులకు ప్రత్యేకంగా విధులు కేటాయించారు. అధికారులు వారు చేపట్టవలసిన పనులు మరియు తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, ఇరిగేషన్ అధికారులు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జెడబ్ల్యూ హెచ్ఆర్ సి సేవలు అభినందనీయం:

# రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్





**శంకర్‌పల్లి: ఆగస్టు 14:(డైలీ రిపోర్ట్):** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చేస్తున్న సామాజిక సేవ, న్యాయ సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయమని తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ అబిడ్స్ లోని హెూటల్ రీగల్ లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ చైర్మన్ మారుపాక సతీష్ కుమార్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్, ప్రముఖ సైకాలజిస్ట్ హిప్నో థెరపిస్ట్ డా. పద్మ కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం ఎస్ జెడబ్ల్యూ హెచ్. ఆర్ సి ప్రతినిధులు ఎంతగానో కృషి చేస్తున్నారని అభినందించారు. కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో కొన్ని వేల మంది ఎన్నో ప్రాంతాల్లో మంచి సేవా కార్యక్రమాలు చేయడం, ప్రతి ఒక్కరూ సమాజానికి మంచి చేయాలని ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేయాలన్నారు. స్వాతంత్ర్యం అంటే ప్రతి ఒక్కరూ ఎటువంటి పక్ష పాతం లేకుండా స్వేచ్ఛగా జీవించడం, ఇతరులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జీవించడం ముఖ్యం అన్నారు. డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ లో నే విజయం ఉందన్నారు. కొప్పుల విజయ్ కుమార్, అన్ని జిల్లాల హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ఇంతవరకు ఎక్కడా లేని విధంగా ఇంతటి విశేష జన వాహిని మధ్య రాజ్యాంగం బద్ధమైన లీగల్ సమావేశాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గృహ నిర్భంధం, వేధింపులు, బాలకార్మికుల నివారణకు కృషి చేయడం, ప్రభుత్వ ఆస్తులను కాపాడడం, అంటరానితనం



నిషేదించడం, మహిళలు, చిన్నపిల్లలు అక్రమ రవాణాను అరికట్టడం, బ్రూణ హత్యలు జరగకుండా చూడడం ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు కొప్పుల విజయ్ కుమార్ సలహాలు, సూచనలతో అలాగే నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, నేషనల్ బోర్డు కమిటీ మెంబెర్ డా. మార్గం విజయ్ పటేల్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జి. హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా. నోముల సంపత్ గౌడ్ లు ఎంతోమంది భాదితులకు న్యాయ సహాయం అందించి ఆదర్శంగా నిలబడడం జరిగిందన్నారు. అనంతరం డా. కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నీ రాష్ట్రాల్లో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సేవలను విస్తరింప చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఫలాలు దక్కాలన్నారు. మన హక్కులను మనము అడిగే ముందు మన భాద్యతలు కూడా తెలుసుకోవాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే చట్టభద్ధంగా మేము కేసులను జాతీయ మానవ హక్కుల కమీషన్ లో దాఖలు చేస్తామని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలను అందించిన వారిని ప్రోత్సాహస్తూ వారికి నేషనల్ అచీవర్స్ అవార్డులను ప్రధానం చేశారు. శంకర్‌పల్లి మున్సిపాల్టీ నుండి గండేటి రాజేష్ గౌడ్ అవార్డును అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తాద్రి గౌడ్, రాష్ట్ర డైరెక్టర్ బి. సుధాకర్, తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ పి. రాజేశ్వరి, ప్రెసిడెంట్ నవ్య శ్రీ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ కె. మధుకర్, ఆర్ టి. ఐ సెల్ చైర్మన్ నారాయణ, ఫ్యామిలీ డిస్ప్యూట్ మరియు ప్రీవెన్షన్ సెల్ చైర్మన్ ఎం. రాజా గౌడ్, కర్నూల్ జిల్లా మహిళా విభాగం చైర్మన్. డా. అంబడీపూడి మారుతి, మాక్బుల్ జాన్ , భవాని, సతీష్, హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీ వి.గౌతమ్ రెడ్డి, హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎం. డి. బసీరుద్దిన, శేరిలింగంపల్లి నియోజకవర్గం ట్రెజరర్ ఎం.డి. గౌస్ ఉద్దీన్, చేవెళ్ల నియోజకవర్గం చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ చైర్మన్ ఆనందం, జనరల్ సెక్రెటరీ సునీల్ కుమార్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ చైర్మన్ కృష్ణ, శేరిలింగంపల్లి నియోజకవర్గం జాయింట్ డైరెక్టర్ ప్రతీక్ పాల్గొన్నారు.

# శుభప్రదం శ్రావణం

**శ్రావణ మాసం అంటే శుభ మాసం. శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటారు. నభో అంటే ఆకాశం అని అర్థం. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవి. ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి, నాగ పంచమి పుత్రాదా ఏకాదశి. దామోదర ద్వాదశి, వరాహ జయన్తి ఇలా అనేక పండుగలు వస్తాయి.**

**శంకర్‌పల్లి ఆగస్టు14 (డైలీ రిపోర్ట్):** శ్రావణ మాసం చంద్రుడి మాసం కూడా, చంద్రుడు మనఃకారకుడు. అంటే సంపూర్ణముగా మనస్సు మీద ప్రభావము చూపే మాసము. ఈ మాసమందు రవి సంచరించు నక్షత్రముల ప్రభావము చంద్రుని మూల కముగా మన మీద ప్రభావం చూపును, చంద్రుని చార నుంచి జరగబోవు దుష్ఫలితాలను నివారించుటకు. మంచి కలిగించుటకు, ధర్మాచరణములను పండుగగా ఆచరించడం నియమమైనది. మనస్సు మీద మంచి ప్రభావము ప్రసరించి పరమార్ధము వైపు మనస్సును త్రిప్పుకొని మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వలన కలిగే అస్తవ్యస్త అనారోగ్యముల నుండి తప్పించుకో సుటకు, మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం శ్రావణ మాసంలో వచ్చే పండుగలలో నిర్దేశించిన ఆచారాలను పాటించడం ముఖ్యోద్దేశమైనది. ఇలా శ్రావణ మాసం. లోని ప్రతి రొజూ శుభప్రదమయినదే...

**శ్రావణ సోమవారం..** ఈ మాసంలో వచ్చే సోమవారాలలో శివ భక్తులు దీక్షతో ఉపవాసం ఉండి, శివుడికి అన్ని రకాల అభిషేకాలు నిర్వహిస్తారు. పార్వతి దేవి కి కుంకుమ పూజ చేస్తే ఐదవతనం కలకాలం నిలుస్తుందని భక్తులు ప్రగాడం గా నమ్ముతారు

**మంగళవారం మంగళగౌరీ వ్రతం..** శ్రీ కృష్ణుడు ద్రౌపదీదేవికి, నారద మునీంద్రుడు సావిత్రి దేవికి ఉపదేశించిన మంగళగౌరి వ్రతము ఈ మాసంలో ఆచరించడం ఎంతో ప్రాసస్త్యమైనవి. మంగళగౌరి కటాక్షం ఏ స్త్రీల పై ఉంటుందో వారికి వైరస్య బాధ ఉండదు. సర్వవిధ సౌభాగ్యాలతో వారు వర్ధిల్లుతారు. కొత్తగా పెళ్ళైన వారు తప్పక ఐదు సంవత్సరాలు ఈ వ్రతాన్ని ఆచరించడం అనవాయితీ. జాతకములో కుఃదోషం,కాలసర్పదోషం, రాహుకేతు దోషాలు వంటి దోషాలు ఉన్నవారు మంగళగౌరి వ్రతాన్ని ఆచరిస్తే వారి దోష నివృత్తి అవుతుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సం చాంగకర్త బ్రహ్మశ్రీ చిలకమర్తి ప్రభాకర చక్రవర్తి శర్మవే ల్లడించారు. మంగళగౌరి వ్రతం గురించి నారదమహర్షిసావిత్రీదేవికి చెప్పినట్లుగా, అలాగే శ్రీకృష్ణుడు ద్రౌపదికి చెప్పినట్లుగా పురాణాలలో ఉంది.

**బుధవారం విష్ణువు పూజ..** శ్రావణమాసంలో బుధవారాలు మహావిష్ణువును పూజించడం విశేషం. శ్రావణ బుధవారాలు పాండు రంగ విఠలుడను ప్రత్యేకంగా పూజిస్తారు. శ్రావణ బుధవారాలు ఎవరైతే విష్ణు సహస్ర నామము వంటివి పారాయణ చేస్తారో వారికి విష్ణుమూర్తి అనుగ్రహం కలుగుతుంది.

**శుక్రవారం వరలక్ష్మీ వ్రతం..** ఈ మాసంలో పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారంనాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. వరలక్ష్మి దేవిని షోడసో పచారాలతో పూజలు చేస్తే అష్టశ్వర్యాలు, ఆయురారో గ్యాలు, అయిదవతనం, సంతానాభివృద్ధి కలకాలం ఉంటాయని శాస్త్రం చెస్తోంది. మన పురాణాల ప్రకారం అష్టలక్ష్ములున్నారు. అష్టలక్ష్ములలో ఒకరైన వరలక్ష్మిని పూజిస్తే అష్టలక్ష్ములను పూజించినట్లే అని శాస్త్రాలు తెలి యచేశాయి. జ్యోతిష్యశాస్త్ర ప్రకారం మానవుల జీవితము లో దూబాలు, కష్టాలు, ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే ఆ పరిస్థితిని నుంచి బయటకు రావడానికి వరలక్ష్మి వ్రతాన్ని మించిన వ్రతం లేదు. వరలక్ష్మీ వ్రతము గురించి స్కంద పురాణములో ఉందని చిలకమర్తి తెలిపారు. స్కంద పురాణం ప్రకారం ఒకానొక సమయంలో సార్వ తీదేవి శివుడిని ఒక ప్రశ్న అడిగింది. లోకాల్లో స్త్రీలు సకల ఐశ్వర్యాలతో పుత్రపౌత్రాదులను పొంచేటటువంటి. వీలున్న ఏదైనా వ్రతాన్ని సూచించాలని పార్వతీదేవి అదగగా పరమేశ్వరుడు వరలక్ష్మీ వ్రతం గురించి స్కంద పురాణములో చెప్పారు. ఈ వరలక్ష్మీ వ్రతాన్ని శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ఆచరించడము ఉత్తమము. చారుమతి దేవి కథ ప్రకారము.. ఒకనాడు లక్ష్మీదేవి చారుమతికి కలలో కనబడి శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శు క్రవారము ఆరాధిస్తే కోరిన వరాలు ఇస్తానని చెప్పింది. ఇలా శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారము వరలక్షీదేవిని ఆరాధించడం



వలన చారుమతి దేవి సమస్త సిరిసంపదలు అందుకోవడం వలస వరలక్ష్మీ వ్రతాన్ని శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం చేయడం ఆచారం గా వస్తుంది.

**శనివారాలు ఇలవేల్పుకు..** ఈ మాసంలో వచ్చే శనివారాలలో ఇంటి ఇలవేల్పు ని పూజించడం సర్వశుభాలను చేకూరుస్తుంది.

శుక్రవారం వరలక్ష్మి వ్రతం

శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, హయగ్రీవ జయంతి ని ఈ రోజు జరుపుకొంటారు.

శ్రావణ పౌర్ణమి

శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, హయగ్రీవ జయంతి ని ఈ రోజు జరుపుకొంటారు.

రక్షాబంధనం

శ్రావణ పౌర్ణమి నాడు అన్నదమ్ముల ముంజేతికి మనం కట్టబోయే రక్షిక (రాఖీ) దైవం ముందుంచి పూజించి, ఆ పూజా శక్తిని గ్రహించిన రక్షికను కట్టాలి.

## స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న మహానుభావుల

## ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం



**బాలాపూర్, ఆగస్టు14 (డైలీ రిపోర్ట్) :** ఎల్బినగర్ నియోజకవర్గం వనస్థలిపురం భూలక్ష్మి నగర్ లోని మాస్టర్ మైండ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ రమారెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలు వేసి ఆటపాటలతో అందరినీ అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ రమారెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు, త్యాగమూర్తులు పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చారని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తామని పాఠశాల యాజమాన్యం తరపున అందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ పాఠశాల టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్రమోడీ హర్ ఘర్ తిరంగా పిలుపు మేరకు BJYM ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు.



**శంకర్పల్లి ఆగస్టు 14 (డైలీ రిపోర్ట్):** బీజేవైఎం శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాణికే లోకేష్ మండల అధ్యక్షుడు హర్షవర్ధన్ ముందుగా జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగాజాతీయ జెండాలతో పాటు ర్యాలీలు నిర్వహించడం వలన దేశ ఐఖ్యత పెంపొందించుకోవడం కోసమే తిరంగ యాత్ర చేపట్టడం జరుగుతుందని చెప్పారు. స్వతంత్ర సమరయోదులకు గౌరవించుకోవవారికి నివాళులు అర్పించడం చాల సంతోషకరమణి ల అన్నారు. యువకులు అందరు ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాలు ఆవిష్కరణ చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ సినియర్ నాయకులు ఎల్ ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాములుగౌడ్, మున్సిపాలిటి ఇంచార్జి వాసుదేవ్ కన్నా ,సీనియర్ నాయకులు జైరాం వీరేంధర్,వెంకటేష్,అప్పారావు, శ్రీకాంత్, నితిన్,బీజేపీ బీజేవైఎం నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులు మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**- నారాయణ విద్యాసంస్థల ఎ జి ఎమ్ వల్లి కుమార్**

**- చుట్టూ జరుగుతున్న పరిణామాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి - శంకర్ పల్లి క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ**








**శంకర్ పల్లి ఆగస్టు14(డైలీ రిపోర్ట్):** విద్యార్థి దశ నుంచి విద్యార్థిని విద్యార్థులు మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోని, దేశ భవిష్యత్తులో ప్రధాన భూమిక పోషించాలని, చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని నారాయణ విద్యాసంస్థల వికారాబాద్ జోన్ ఎ జి ఎమ్ వల్లీ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రోజున శంకర్ పల్లి లోని నారాయణ హై స్కూల్లో విద్యార్థి నేతల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ పల్లి క్రైమ్ ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తమ చుట్టూ జరుగుతున్న పరిస్థితులను, పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని, మంచి చెడు మధ్య తేడా తెలుసుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థినీ,విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సంగీతం మరియు సాహిత్యం మొదలైన రంగాల్లో రాణించాలని తెలిపారు. మంచి నడవడికతో అటు తల్లిదండ్రులకు, ఇటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దివ్య, కోఆర్డినేటర్స్ కనకరాజు,రాధిక,వనీత, ఎ డి శ్రీకాంత్, ఒలంపియాడ్ మరియు ఎన్ పి ఎల్ ఇంచార్జ్ కార్తీక్, వైస్ ప్రిన్సిపాల్స్ సనోవర్, భాగ్యలక్ష్మి, ఎ ఓ రాజేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.